www.aksharadarbar.com
శనివారం 15, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :114 | పేజీలు : 05 | వెల : 05



పారదర్శకంగా మెడికల్ బోర్డు

- అనారోగ్య సమస్యలు ఉంటేనే అన్ ఫిట్
- ప్రలోభ పెట్టే వారిని నమ్మొద్దు
- మోసగాళ్ల వివరాలను 9491144104 నెంబరుకు తెలపండి
- సింగరేణి కార్మికులను మోసగించే వారిపై కఠిన చర్యలు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం హెచ్చరిక

04

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

20 మంది అధికారులకు స్థానచలనం

- హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు కొత్త కలెక్టర్లు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

02

తెలంగాణలో భారీస్థాయిలో ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 20 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మళ్లీ ఐదు నెలల తరువాత ఇంతటి స్థాయిలో బదిలీలు చేపట్టింది ప్రభుత్వం. ఖమ్మం కలెక్టర్ గా ముజామ్మిల్ ఖాన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గా బాదావత్ సంతోష్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ కలెక్టర్ గా అనురాగ్ జయంతిని నియమించింది. కామారెడ్డి కలెక్టర్ గా ఆశిష్ సంగ్వాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ గా జితేష్ వి పాటిల్, జయశంకర్ కలెక్టర్ గా రాహుల్ శర్మ, నారాయణ్‌పేట కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ నియామకం అయ్యారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా కోయ శ్రీ హర్ష, హన్మకొండ కలెక్టర్‌గా ప్రవీణ్య, జగిత్యాల కలెక్టర్‌గా సత్యప్రసాద్, మహబూబ్‌నగర్ కలెక్టర్ గా విజయేంద్ర, మంచిర్యాల కలెక్టర్‌గా కుమార్ దీపక్, వికారాబాద్ కలెక్టర్‌గా ప్రతీక్ జైన్, నల్లగొండ కలెక్టర్‌గా నారాయణ రెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా వనపర్తి కలెక్టర్ గా ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్, వరంగల్ కలెక్టర్ గా ఎం సత్య శారదాదేవి, ములుగు కలెక్టర్‌గా దివాకర, నిర్మల్ జిల్లా కలెక్టర్ గా అభిలాష అభినవ్ ను ప్రభుత్వం నియమించింది. కాగా, భద్రాద్రి కలెక్టర్ గా పనిచేసిన ప్రియాంక ఆల, భూపాలపల్లి కలెక్టర్ గా పనిచేసిన భవేశ్ మిశ్రాలను ప్రభుత్వం బదిలీ చేసినప్పటికీ వీరికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

- అక్షర దర్బార్, హైదరాబాద్

ఆరుగురు మావోయిస్టుల అరెస్ట్

- మందుపాతరలు అమరుస్తుండగా అదుపులోకి
- తుపాకీ, కిట్ బ్యాగులు, పేలుడు సామాగ్రి స్వాధీనం

తెలంగాణ- ఛత్తీస్గఢ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం తడపాల అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ కి చెందిన వెంకటాపురం- వాజేడు ఏరియా కమిటీ, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన మావోయిస్టులు, మిలిషియా సభ్యులు కర్రెగుటలపై మందు పాతరలు అమరుస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు కూంబింగ్ చేస్తుండగా తడపాల గ్రామానికి వెళ్లే దారిలో మందుపాతరలు అమరుస్తున్న నక్సలైట్లు వాళ్లను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వెంబడించి ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులను పట్టుకొని వారి వద్ద నుంచి ఒక డీబీబీఎల్ తుపాకి, నాలుగు కిట్ బ్యాగులు, రెండు వాకీటాకీలు, పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో వెంకటాపురం- వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతాతో పాటు పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, బెటాలియన్ సభ్యుడు సోడి విజయ్, కుడం మిలిషియా సభ్యులు దస్రు, సోడి ఉర్ర, మడకం భీమా ఉన్నారు. వీరందరినీ ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్ కు తరలించారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆరుగురు మావోయిస్టుల అరెస్టు వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు.

- అక్షర దర్బార్, ములుగు

04

కుడా వీసీగా అశ్విని తానాజీ బాధ్యతలు

03

శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

02

- 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 193 ల్యాబ్ టెక్నీషియన్, 31 స్టాఫ్ నర్సుల భర్తీకి రంగం సిద్ధం
- త్వరలోనే నోటిఫికేషన్ల జారీ

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సత్య శారద దేవి
వరంగల్ కలెక్టర్

పి. ప్రావిణ్య
హనుమకొండ కలెక్టర్

దివాకర్
ములుగు కలెక్టర్

రాహుల్ శర్మ
భూపాలపల్లి కలెక్టర్

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

- 20 మంది అధికారులకు స్థానచలనం
- హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు కొత్త కలెక్టర్లు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

అక్షర దర్బార్, హైదరాబాద్ :

తెలంగాణలో భారీస్థాయిలో ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 20 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మళ్లీ ఐదు నెలల తరువాత ఇంతటిస్థాయిలో బదిలీలు చేపట్టింది ప్రభుత్వం. ఖమ్మం కలెక్టర్‌గా ముజామ్మిల్ ఖాన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బాధావత్ సంతోష్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది. కామారెడ్డి కలెక్టర్‌గా ఆశిష్ సంగ్వాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్, జయశంకర్ కలెక్టర్‌గా రాహుల్ శర్మ, నారాయణ్‌పేట్ కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ నియామకం అయ్యారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా కోయ శ్రీ హర్ష, హన్మకొండ కలెక్టర్‌గా ప్రవీణ్య, జగిత్యాల కలెక్టర్‌గా సత్యప్రసాద్, మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా విజియేంద్ర, మంచిర్యాల కలెక్టర్‌గా కుమార్ దీపక్, వికారాబాద్ కలెక్టర్‌గా ప్రతీక్ జైన్, నల్లగొండ కలెక్టర్‌గా నారాయణ రెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా వనపర్తి కలెక్టర్‌గా ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్, వరంగల్ కలెక్టర్‌గా ఎం సత్య శారదాదేవి, ములుగు కలెక్టర్‌గా దివాకర, నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా అభిలాష అభినవ్‌ను ప్రభుత్వం నియమించింది. కాగా, భద్రాద్రి కలెక్టర్ గా పనిచేసిన ప్రియాంక ఆల, భూపాలపల్లి కలెక్టర్‌గా పనిచేసిన భవేశ్ మిశ్రాలను ప్రభుత్వం బదిలీ చేసినప్పటికీ వీరికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

ఉమ్మడి జిల్లాలో నలుగురు కలెక్టర్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, భవేష్ మిశ్రా, త్రిపాఠిలకు స్థానచలనం కలిగింది. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య హనుమకొండ జిల్లా కలెక్టర్ గా నియామకమయ్యారు. ములుగు జిల్లా కలెక్టర్‌గా దివాకర, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా రాహుల్ శర్మ, వరంగల్ జిల్లా కలెక్టర్ గా సత్య శారద దేవి నియమితులయ్యారు. వీరిలో వరంగల్ జిల్లా కలెక్టర్ గా నియమితులైన సత్య శారద దేవి 2015 కేడర్. ఈమె త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక హనుమకొండ జిల్లా కలెక్టర్ గా నియమితులైన పి ప్రావిణ్య గతంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేసిన తర్వాత బదిలీపై వరంగల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టర్ గా నియమితులైన దివాకర గతంలో భూపాలపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్ గా పనిచేశారు.



ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

అక్షర దర్బార్, హైదరాబాద్: ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చుతున్నారు. ప్రతి వర్షాకాలం రాష్ట్రంలో డెంగీ, ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్ న్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. సమస్యను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగానూ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్‌ఎస్ ఆర్‌బీ) త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్ ◌రలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే, వివిధ ఆసుపత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్‌ఎస్ ఆర్‌బీ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

మీరే తప్పుకోండి..

- మీ ముందు ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు
- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు 12పేజీల లేఖ

అక్షర దర్బార్, హైదరాబాద్:యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వివరణ ఇచ్చారు. విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని అన్నారు. ఈఆర్సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.

విచారణలో నిష్పాక్షికత కనిపించట్లేదు.

విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

ఛత్తీస్ గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

8 మంది నక్సల్స్ హతం

అక్షర దర్బార్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి దెబ్బ తగిలింది. శనివారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతంకాగా, ఓ భద్రతా సిబ్బంది చనిపోయినట్లు అధికారులు తెలిపారు. నారాయణపుర్ జిల్లా అబుజ్‌మడ్ ప్రాంతంలో గత రెండు రోజుల నుంచి ఎన్‌కౌంటర్ జరుగుతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ చెప్పారు. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టిన సంగతి తెలిసిందే.

144 సెక్షన్ అమలుకు ఉత్తర్వులు

ఇంచార్జ్ సీపీ అభిషేక్ మొహంతి

అక్షర దర్బార్, హనుమకొండ: సివిల్ ప్రిలిమ్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇంచార్జ్ సీపీ అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను అనుసరించి ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం నేరం. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారి చట్టపరమైనా చర్యలు తీసుకోబడుతాయని ఇంచార్జ్ సీపీ తెలిపారు.

ఎన్నికల్లో మోడీకి గుణపాఠం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

అక్షర దర్బార్, హనుమకొండ: దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టడం వల్లనే లోక్ సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా స్థాయి సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు ధర్మసాగర్ మండల కేంద్రంలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మోడీ పదేళ్ల పాలనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి భిన్నంగా పాలన జరిగిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేశారని అన్నారు.

ఆరుగురు మావోయిస్టుల అరెస్ట్

- మందుపాతరలు అమరుస్తుండగా అదుపులోకి
- తుపాకీ, కిట్ బ్యాగులు, పేలుడు సామాగ్రి స్వాధీనం

అక్షర దర్బార్, ములుగు: తెలంగాణ– ఛత్తీస్ గఢ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం తడపాల అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ కి చెందిన వెంకటాపురం– వాజేడు ఏరియా కమిటీ, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన మావోయిస్టులు, మిలిషియా సభ్యులు కర్రెగుటలపై మందు పాతరలు అమరుస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు కూంబింగ్ చేస్తుండగా తడపాల గ్రామానికి వెళ్లే దారిలో మందుపాతరలు అమరుస్తున్న నక్సలైట్లు వాళ్లను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వెంబడించి ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులను పట్టుకొని వారి వద్ద నుంచి ఒక డీబీబీఎల్ తుపాకి, నాలుగు కిట్ బ్యాగులు, రెండు వాకీటాకీలు, పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో వెంకటాపురం– వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతాతో పాటు పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, బెటాలియన్ సభ్యుడు సోడి విజయ్, కుడం మిలిషియా సభ్యులు దస్రు, సోడి ఉర్ర, మడకం భీమా ఉన్నారు. వీరందరినీ ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్‌కు తరలించారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆరుగురు మావోయిస్టుల అరెస్టు వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు.

జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

రైతులకు నష్ట పరిహారం అందిస్తాం

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

రక్షణ దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని అని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై టేకుమట్ల,చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమా వేశం నిర్వహించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధికి రహదారులు ఏర్పాటు అత్యంత అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతుల నుండి భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. భూసేకరణ విషయంలో రైతుల యొక్క సలహాలు, సూచనలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నామని అందుకోసమే రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రాజెక్ట్ ల నిర్మాణం కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అభీష్టం ప్రకారమే భూసేకరణ చేస్తామని అన్నారు. 350 ఎకరాలు 35 కిలో మీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు సేకరణ చేయాల్సి ఉన్నదని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉపరితల ఘనులు కోసం భూసేకరణ జరిపామని ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగలేదని రైతుల సూచనలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రైతుల అంగీకారంతో భూ సేకరణ విషయం లో భూముల ధరలు, భూముల పట్టాలలో తప్పులు, కొంతమందికి పట్టాలు లేకపోవడం లాంటి విషయంలో ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని తెలిపారు. రైతులు తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్ట పరిహారం అందిస్తామని అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, నేషనల్ హైవే అధికారులు, మూడు మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రైతుల ధర్నా

తమ భూములను నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి ఇచ్చేది లేదని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ రహదారిపై శనివారం రైతులు ధర్నా చేశారు. జిల్లాలోని టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల రైతులు ఈ క్రమంలో రైతులను తన చాంబర్ కు పిలిపించారు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల అభిప్రాయం తీసుకున్నారు. రైతులు స్పందిస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో తమ భూములను ఇచ్చేది లేదని, తమకు భూములే తమకు జీవనధారం అని, భూములు ఇవ్వాలంటూ రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ భవిష్ మిశ్రా ముందు బ్యానర్లు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. రైతుల నిరసనతో కలెక్టర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం భూపాలపల్లి పరకాల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు రైతులు, ప్రధాని మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ భూములను జాతీయ రహదారి నిర్మాణానికి ఇచ్చేది లేదని ముక్తకంఠంతో రైతులు తెగేసి చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత కాళీ ప్రసాద్

కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత మొదలైంది..

పదేళ్లు దోచుకున్న గ్యాంగ్ కాంగ్రెస్ లో చేరింది..

డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.

అక్షర దర్బార్, పరకాల : రాబోయే ఎన్నికల్లో బీజేపీ బలోపేతం చేస్తామని పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేసరు విజయచందర్ రెడ్డి, కాచం గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కాళి ప్రసాద్ రావు మాట్లాడుతూ మూడోసారి దేశ ప్రధానిగా చేసిన ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మోడీని ఓడించడమే లక్ష్యంగా వ్యవహరించిన ఇండియా కూటమికి దేశ ప్రజలు గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. గతంలో తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లతో ఉన్న బీజేపీ నేడు 8 సీట్లు సాధించి తెలంగాణలోని ప్రతిపక్షంగా ఎదిగామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎదురులేని పార్టీగా బిజెపి ఉంటుందని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. పరకాల మున్సిపాలిటీలో కాషాయ జండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని గుర్తు చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల కోడ్ పూర్తయిందని వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని గుర్తు చేశారు. పరకాల దామర చెరువు ట్యాంక్ బాండ్, చలివాగు చెక్ డ్యాం ,వంద పడకల ఆసుపత్రి, పరకాల మురుగు కాలవల నిర్మాణం లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని, రాబోయే వర్షాకాలంలో పరకాల పట్టణానికి వరద ముప్పు ఉంటుందని వాటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవుని మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముల్కా ప్రసాద్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శిలు నిరంజన్ , కుక్కల విజయ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, నాగేల్లి రంజిత్, సీనియర్ నాయకులు సత్యనారాయణ ,శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే గండ్ర

మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే గండ్ర

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శాయంపేట చేనేత సహకార సంఘం దగ్గర నిల్వ ఉన్న వస్త్రాలను సత్వరమే కొనుగోలు చేసి, పెండింగ్ లో ఉన్న కార్మికుల బిల్లులను విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు. సమస్యలను విన్న మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి సమస్యలను పరిష్కరించేలా చూస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ ముఖ్య నేతలు ఎన్ఎస్సార్ సంపత్ రావు, గండ్ర సత్యనారాయణరెడ్డి, కిషన్ రావు ఉన్నారు.

ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, పరకాల మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 33 మంది లబ్ధిదారులకు 33లక్షల 3వేల 868 రూపాయలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

గుట్కా అమ్మకాలపై దాడులు

'అక్షర దర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, పరకాల: నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై పోలీసులు విరుచుకపడుతున్నారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. తాజాగా శనివారం సాయంత్రం పరకాలలో రేపాల చంద్రశేఖర్ గుప్తా, సూర రవీందర్, జులారి శ్రీకాంత్, పూరెల్ల సత్యం, మోటం భద్రయ్య, బోయిని శ్రీనివాస్ కు చెందిన దుకాణాలపై దాడులు జరిపి నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. రూ.29,200 అంబర్ గుట్కా ప్యాకెట్లను స్వాధీనపరుచుకున్నట్లు పరకాల ఇన్ స్పెక్టర్ డి రవిరాజు వెల్లడించారు. జిల్లాలో పొగాకు అమ్మకాలపై 'అక్షర దర్బార్' పత్రికలో ఇటీవల వరుస కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో పోలీసులు దాడులు చేపట్టడం గమనార్హం.

కిరాణ షాపులో తనిఖీ చేస్తున్న పోలీసులు

కుడా వీసీగా అశ్విని తానాజీ బాధ్యతలు

- శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు

అక్షర దర్బార్, హనుమకొండ:కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ(కూడా)వైస్ చైర్మన్ గా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం కుడా కార్యాలయంలో పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కుడాకు చెందిన ఉన్నతాధికారులు వైస్ చైర్మన్ కు పూల మొక్కలు అందజేసి వీసీకి శుభాకాంక్షలు తెలిపారు. బల్దియా కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో కుడా వైస్ చైర్మన్ గా అశ్విని తానాజీ వాకడేకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వైస్ చైర్మన్ గా ఆమె బాధ్యతలు చేపట్టారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పకడ్బందీగా మెడికల్ బోర్డు నిర్వహణ

అనారోగ్య సమస్యలు ఉంటే అన్ ఫిట్
ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని ప్రలోభ పెట్టే వారిని నమ్మొద్దు
కార్మికులను మోసగిస్తే కటకటాల్లోకి..
సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం ప్రతినెల నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి కార్మికుడిని తప్పనిసరిగా అన్ ఫిట్ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో ఏ ఇతరుల ప్రమేయం ఉండదని సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.కొందరు మోసకారులు కార్మికుల వద్దకు వెళ్లి మెడికల్ బోర్డులో ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని, వారసులకు ఉద్యోగాలు పెట్టిస్తామని ప్రలోభపెడుతున్నట్లు తెలుస్తోందని, ఇటువంటి మోసకారులను ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. సింగరేణి మెడికల్ బోర్డును పారదర్లకంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని.. అక్రమార్కులు ఎవరైనా సరే ఉక్కు పాదం మోపాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ(సీఐడీ)లు కూడా సింగరేణి మెడికల్ బోర్డుపై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

మెడికల్ బోర్డు ప్రక్రియలో అవినీతికి ఎక్కడా ఆస్కారమే ఉండదని.. మాయ మాటలతో మోసగిస్తున్న వారు ఎదురైతే వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులకు 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారానైనా తెలియజేయొచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంటాయన్నారు. నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు తప్పని సరిగా అన్ ఫిట్ చేస్తుందని తెలిపారు. మెడికల్ బోర్డు నిర్వహణతో పాటు సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా కొత్త ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ ప్రారంభించిందని, ఈ విషయంలో కూడా ఎవరైనా మోసకారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మభ్యపెడుతున్నట్లయితే వారిపై సింగరేణి విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యంత పారదర్శకంగా సింగరేణిలో ఉద్యోగ నియామక ప్రక్రియ ఉంటుందని, ఎటువంటి రికమండేషన్ లకు, ప్రలోభాలకు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులను వంచించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం జరుగుతుందని.. ఏసీబీ, సీఐడీ విచారణ ద్వారా జైలుకు పంపడం జరుగుతుందన్నారు. గతంలో ఈ విధంగా చేసిన కొందరిపై విచారణ జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారది

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి, పాఠ్య పుస్తకాలను, యూనిఫాలను వెంటనే అందించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారది కోరారు . శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను మండల విద్యాశాఖ అధికారికి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఉపాధ్యాయుల కొరత ఈ సంవత్సరం లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు స్టాలిన్, సిద్దు, శ్రీకాంత్ పాల్గొన్నారు

19న నిరుపయోగ వాహన విడి పరికరాల వేలం

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పోలీస్ శాఖకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. వేలంలో ప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చని, వేలం ప్రక్రియ ఈనెల 19న (బుధవారం) రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని వేలంలో పాల్గొనేవారు తమ ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పాటు రూ. 3000 రుసుము చెల్లించాలని, కొనుగోలు చేయని వారి రుసుము తిరిగి చెల్లించడం జరుగుతుందని, వేలం గురించి మరిన్ని వివరాలకు అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని ఎంటీవో కిరణ్ ను 8712658170 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

సోలార్ సిస్టం ను పరిశీలిస్తున్న కలెక్టర్

సోలార్ పవర్ సిస్టంను పరిశీలించిన కలెక్టర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనంపై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమ్ ను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల విద్యుత్ బిల్లు జీరో చేసేందుకు విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేడు విద్యుత్ వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో సోలార్ విద్యుత్తు ఏర్పాటు అవసరమ్ చాలా ఉందని తెలిపారు. టీఎస్ టెడ్కో సంస్థ, విద్యుత్ శాఖ సంయుక్తంగా ఆధ్వర్యంలో రూ.65 లక్షల నిధులతో 100 కిలో వాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగాన్ని బట్టి అదనంగా మరో రెండు వందల కిలో వాట్ల సోలార్ పవర్ పానెల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగులు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని అనసరంగా లైట్లు, ఫాన్స్ వేయొద్దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెడ్కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల సంబురాలు

అక్షర దర్బార్ ఆత్మకూర్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయంతో తెలుగు జాతి అభిమాన నాయకుడు, అభివృద్ధికి చిరునామా నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, యానాల అనంతరెడ్డి, పరకాల నియోజకవర్గ బాద్యులు కందుకూరి నరేష్, భూపాలపల్లి నియోజకవర్గం నుండి మొక్కిరాల జనార్ధన్ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరిగిద్దె రాజేశ్వర్ రావు, ఆత్మకూరు మండలం అధ్యక్షులు గోనె మధుకర్,చీదురాల రామన్న పరకాల అధ్యక్షులు తాటి సాంబాశివారావు,మాచర్ల నగేష్ పార్లమెంట్ కార్యదర్శి, మంద చంద్ర మోహన్,మంద రవికుమార్ పాల్గొన్నారు .

చంద్రబాబు చిత్రపలానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మాజీ సీఎం కేసీఆర్ ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

అక్షర దర్బార్ , పరకాల : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుత భవిష్యత్తు రాజకీయాల గురించి కెసిఆర్ వీరితో చర్చించారు. అదైర్య పడకండి, ఖచ్చితంగా రాష్ట్రంలో రాబోయేది మన ప్రభుత్వమేనని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీలో సమూచిత స్థానం ఉంటుందని అన్నారు.

కెనడాలో ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం



అక్షర దర్బార్, నర్సంపేట : విదేశీ పర్యటనలో భాగంగా కెనడాలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఆట మహాసభలకు ఆహ్వానం తీసుకున్న ఎమ్మెల్యే దొంతి అమెరికా పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం అక్కడి నుండి కెనడా దేశం పర్యటనకు వెళ్లారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఫోరం సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా రాణించి ఉన్నత స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకాంక్షించారు.